# సంక్షిప్త సమాచారం

## సాలీనా 0.60 మిలియస్ టన్నులు సున్నపురాయి ఉత్పాదన

## (సొంత సున్నపురాయి ఉత్పాదన)

వర్గం-A

**కొలిమిగుండ్ల సున్నపు రాయి గని**

**గని లీజు ప్రాంతం: 255.0 హెక్టార్లు**

**కొలిమిగుండ్ల, ఇటిక్యాల మరియు కల్వటాల గ్రామాలు**

**కొలిమిగుండ్ల మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.**

THE RAMCO CEMENTS LIMITED

RAMCO

## రాంకో సిమెంట్స్ లిమిటెడ్

**(మద్రాస్ సిమెంట్స్ లిమిటెడ్ గా పిలవబడేది)**

**(ISO 9001:2008, ISO 14001:2004 and IS 18001:2007 కంపెనీ)**

# సంక్షిప్త సమాచారం

**1. పరిచయము :**

రాంకో సిమెంట్స్ లిమిటెడ్ (ఆర్.సి.ఎల్) వారు ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాలోని కొలిమిగుండ్ల మండలలోని కల్వటల గ్రామంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన టెక్నాలజీతో 186.56 హెక్టార్లలో ఒక కొత్త సంఘటిత సిమెంట్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదించింది. ప్రతిపాదిత ప్లాంట్ యొక్క ఉత్పత్తి సామర్థ్యం దిగువ ఇవ్వబడినట్లుగా ఉండును:

- క్లింకర్ యొక్క సామర్థ్యం సాలీనా 3.15 మిలియన్ టన్నులు (సాలీనా 2 x 1.575 మిలియన్ టన్నులు)
- సిమెంట్ యొక్క సామర్థ్యం సాలీనా 2.0 మిలియన్ టన్నులు
- 50 MW (2 X 25 MW) బొగ్గు ఆధారిత క్యాప్టివ్ పవర్ ప్లాంట్

సిమెంట్ తయారీకి కావలసిన ప్రధాన ముడి పదార్థం సున్నపురాయి. దీనిని వారియొక్క సొంత సున్నపు రాయి గని నిల్వల నుండి పొందుచున్నారు.

**2.0 ప్రస్తుత ప్రతిపాదన :**

**రాంకో వారు** కొలిమిగుండ్ల సున్నపు రాయి గనుల నుండి సాలీనా 0.60 మిలియన్ టన్నులు సున్నపురాయిని వెలికి తీయుటకు ప్రతిపాదించారు. మైనింగ్ లీజు ప్రాంతం 255.0 హెక్టార్లు. ఇది ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లాలోని కొలిమిగండ్ల మండలంలో కొలిమిగుండ్ల, ఇటిక్యాల మరియు కల్వటాల గ్రామాలలో విస్తరింప బడి ఉంది.

238.2 హెక్టార్ల మైనింగ్ లీజు ప్రాంతం, సాగు చేయని వ్యవసాయ భూమి. ఇది RCL వారి సొంత భూమి మరియు 16.8 హెక్టార్లు ప్రభుత్వం భూమి. కొలిమిగుండ్ల సున్నపురాయి గని యొక్క సర్వే సంఖ్యలు:

కొలిమిగుండ్ల గ్రామము యొక్క సర్వే సంఖ్యలు 397/1, 397/2, 397/3, 398/1, 398/2, 400/1, 400/2, 400, 406/A, 406/B, 406/C, 407, 408/A, 408/B, 409/A, 409/B, 410/A, 410/B, 411, 412/1, 412/2, 412/3A, 412/3B, 412/3C, 413/1, 413/2, 414/A, 414/1B1, 414/B2A, 414/B2B, 415, 416/1, 416/2, 417, 418/1, 418/2, 419/1, 419/2, 420, 421, 422, 423, 424/1, 424/2, 436, 437/A1, 437/A2, 437/A3, 437/A4, 437/A4B, 437/B, 438/1, 438/2, 438/3, 438/4, 438/5, 439/A, **మరియు ఇటిక్యాల గ్రామము యొక్క సర్వే సంఖ్యలు** - 1/1, 1/2, 1/3, 1/4A, 1/4B, 1/4C1, 1/4C2, 1/4D, 1/4E, 1/4F, 2, 3, 4, 5, 6/1, 6/2, 7, 8, 9, 11, 13, 14, 15/1, 15/2A, 15/2B, 27, 28, 29, 35, 36, 37, 38, 39/1, 39/2, 40, 41, 42, 43/1, 43/2, 43/3, 43/4A, 43/4B, 44/1, 44/2, and **మరియు కల్వటల గ్రామము యొక్క సర్వే సంఖ్యలు** - 2/A, 2/B1, 2/B2, 3/A, 3/B, 4/A, 4/B1, 4/B2, 5/1, 5/2, 6, 7/A, 7/B, 8, 9, 10, 11, 14, 15, 16/1, 16/2, 17, 18, 65, 66, 67, 68, 70, 85, 86, 87, 88, 89, 90/2, 90/3, 91, 92, 93/1, 93/2, 94, 95, 98, 99, 100/1, 100/2, 100/3, 101, 102, 103, 111, 112, 113, 114, 115, 116, 117/1, 117/2A, 117/2B, 118, 119, 120, 121, 122, 123, 124, 125, 126, 127.

## 3.0 పర్యావరణము మరియు వివరణ :

పర్యావరణ ప్రభావము అంచనా మరియు నివారణ చర్యలలో భాగంగా, అక్టోబరు 17 నుండి డిసెంబర్ 17 వరకు మూడు నెలల పాటు ప్రస్తుతమున్న పర్యావరణ స్థితిగతులను పర్యవేక్షించడం జరిగింది.

**పర్యావరణ వివరణ :**

ఈ కాలంలో ప్రధానమైన గాలులు తూర్పు ఈశాన్య-తూర్పు-తూర్పు ఆగ్నేయ-ఆగ్నేయ దిశలనుండి మొత్తం సమయములో 49.64% గా నమోదు చేయబడినవి మరియు సుమారు 13.0 శాతము గాలులు ప్రశాంతంగా ఉన్నాయి.

**వాయు పర్యావరణము :**

గని ప్రదేశము నుండి 10 కి. మీ వ్యాసార్థం లో వాయు నాణ్యత మొత్తం 8 ప్రదేశములలో అధ్యయనం చేసి పరిశీలించిన పిదప ఈ ప్రదేశములలో వాయు నాణ్యత పారిశ్రామిక, నివాస, గ్రామీణ మరియు ఇతర ప్రదేశములలో జాతీయ వాయు ప్రమాణాలకు లోబడి ఉన్నది.

**అధ్యయనం ప్రాంతంలో గాలి నాణ్యత (అన్ని విలువలు, మైక్రోగ్రాములు / ఘ.మీ లో ఉన్నాయి)**

| కోడ్ నంబర్ | స్థానం పేరు | 98th శాతం విలువలు | | | |
|---|---|---|---|---|---|
| | | $PM_{10}$ | $PM_{2.5}$ | $SO_2$ | NO2 |
| A1 | గని ప్రాంగణం | 53.1 | 27.5 | 12.1 | 13.8 |
| A2 | కలవాట్ల గ్రామము | 53.5 | 24.2 | 11.9 | 13.5 |
| A3 | కోటపాడు గ్రామము | 49.8 | 22.6 | 11.5 | 13.2 |
| A4 | నందిపాడు గ్రామము | 57.4 | 28.0 | 12.8 | 14.4 |
| A5 | ఇటిక్యాల గ్రామము | 50.2 | 21.7 | 11.6 | 13.8 |
| A6 | చింతలయపల్లి గ్రామము | 54.5 | 27.8 | 12.1 | 13.3 |
| A7 | కొలిమిగుండ్ల గ్రామము | 51.0 | 23.5 | 12.4 | 13.7 |
| A8 | మీర్జాపురం గ్రామము | 55.6 | 25.4 | 10.7 | 12.9 |
| పారిశ్రామిక, నివాస, గ్రామీణ మరియు ఇతర ప్రాంతాలకు NAAQ ప్రమాణాలు (24 గంటలు) | | 100 | 60 | 80 | 80 |

**గమనిక: అధ్యయనం సమయంలో కార్బన్ మోనాక్సైడ్ (CO) విలువలు 1 ppm కంటే తక్కువగా నమోదు అయినవి. ధూళికణములలో సిలికా సాంద్రత కనుగొనబడలేదు.**

**ధ్వని పర్యావరణము :**

అధ్యయనం ప్రాంతంలో శబ్దం తీవ్రత అంచనా వేయుటకు గాను ఎనిమిది పర్యవేక్షణ స్థానాలను ఎంపిక చేశారు. పగటి సమయంలో మరియు రాత్రి సమయంలో ధ్వని స్థాయిలు 50.6 – 54.7 dB (A) మరియు 41.8 – 44.7 (A) గా కనుగొనబడ్డాయి.

**నీటి పర్యావరణము :**

ఎనిమిది భూగర్భ మరియు ఒక ఉపరితల నీటి నమూనాలు అధ్యయనం ప్రాంతం నుండి సేకరించి వాటిని IS-10500 నీటి నాణ్యతా ప్రమాణాల ప్రకారం పరీక్షించగా వాటి యొక్క విలువలు ప్రమాణాలకు లోబడి ఉన్నట్లుగా గుర్తించడం జరిగినది.

**భూపర్యావరణం :**

అధ్యయనం ప్రాంతంలో 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎనిమిది మట్టి నమూనాలను సేకరించి, పరీక్షించగా అవి సాధారణ సారత్వమును కలిగి ఉన్నట్లుగా గుర్తించడం జరిగినది.

**జీవ పర్యావరణం :**

అటవీ శాఖ నుంచి పొందిన సమాచారం ఆధారంగా, క్రిష్ణ జింక షెడ్యూల్ - I జాతి గా అధ్యయన ప్రాంతంలో కనుగొనబడింది. పర్యావరణ అధ్యయన సమయంలో, నెమలి (పీఫౌల్), షెడ్యూల్ - I జాతి గా గమనించారు. ఈ షెడ్యూల్-I జంతుజాలాలను రక్షించడానికి రూ .10 లక్షల నిధులతో ఒక పరిరక్షణ ప్రణాళికను రూపొందించారు.

## 4.0 పర్యావరణ ప్రభావము అంచనా మరియు నివారణ చర్యలు :

## 4.1 వాయు పర్యావరణము :

ఉపరితల మైనింగ్ ప్రక్రియ వలన ముఖ్యంగా గాలిలోకి ధూళికణములు వెలువడును.

క్రింది ఇవ్వబడిన పరిశ్రమలు మరియు వాటి సంబంధిత గనుల వలన పర్యావరణ స్థితి, వర్షాకాల అనంతరదశ 2017 సమయంలో సేకరించిన ప్రాథమిక సమాచారంలో ప్రతిబింబిస్తుంది.

- అల్ట్రా టెక్ సిమెంట్ ప్లాంట్ మరియు గని
- పెన్నా సిమెంట్ ప్లాంట్ మరియు తల్లారి చెరువు గని మరియు కూర్మన్నపల్లి గని

అందువల్ల సంఘటిత ప్రభావాన్ని అంచనా వేయడానికి, సంపూర్ణ అధ్యయనంలో ప్రతిపాదిత సిమెంట్ ప్లాంట్, పవర్ ప్లాంట్ యొక్క సామర్థ్యాలు మరియు రాంకో యొక్క ప్రతిపాదిత నాలుగు గనుల (ప్రస్తుత గనితో సహా) పరిగణనలోకి తీసుకున్నారు.

**రాంకో యొక్క ప్రతిపాదిత సిమెంట్ ప్లాంట్**

- క్లింకర్ యొక్క సామర్థ్యం సాలీనా 3.15 మిలియన్ టన్నులు (సాలీనా 2 x 1.575 మిలియన్ టన్నులు)
- సిమెంట్ యొక్క సామర్థ్యం సాలీనా 2.0 మిలియన్ టన్నులు
- 50 MW (2 X 25 MW) బొగ్గు ఆధారిత సొంత విద్యుత్ కేంద్రం.

**రాంకో** యొక్క ప్రతిపాదిత ఇతర గనుల (పర్యావరణ, అటవీ మరియు పర్యావరణ మార్పుల మంత్రిత్వశాఖ (MOEF) ద్వారా TOR మంజూరు చేయబడినది)

- సాలీనా 0.60 మిలియన్ టన్నులు కొలిమిగుండ్ల సున్నపురాయి గని నుండి సున్నపురాయి ఉత్పత్తి
- సాలీనా 4.0 మిలియన్ టన్నులు చింతలాయపల్లి సున్నపురాయి గని నుండి సున్నపురాయి ఉత్పత్తి
- కనకాద్రిపల్లి సున్నపురాయి గని నుండి సాలీనా 0.1 మిలియన్ టన్నులు సున్నపురాయి ఉత్పత్తి
- కొల్లిమిగుండ్ల సున్నపురాయి గని నుండి సాలీనా 0.6 మిలియన్ టన్నులు సున్నపురాయి ఉత్పత్తి
- నాయనపల్లి సున్నపురాయి గని నుండి సాలీనా 0.1 మిలియన్ టన్నులు సున్నపురాయి ఉత్పత్తి

EPA ఆమోదించబడిన AERMOD గణిత నమూనాను ఉపయోగించి గని కార్యకలాపాల వలన వెలువడే కాలుష్యము ఎంత దూరం వరకు ప్రభావం చూపుతుంది అనే అంశాలు అంచనా వేయడం జరిగినది

అంచనా వేయబడిన ప్రస్తుత భూస్థాయి సాంద్రతల స్థితి (కాలుష్య నియంత్రణ చర్యలతో కనుగొనబడిన) మొత్తం దిగువున ఇవ్వబడినది :

**అంతిమ పర్యావరణ స్థితి, మైక్రోగ్రాములు / ఘ.మీ**

| 24 గంటల సాంద్రత | ధూళికణముల సాంద్రత - 10 ($PM_{10}$) | ధూళికణముల సాంద్రత - 2.5 ($PM_{2.5}$) | గందకామ్లము ($SO_2$) | నత్రజనికామ్లము ($NO_2$) |
|---|---|---|---|---|
| ప్రస్తుత స్థితి | 58.9 | 28.0 | 12.8 | 14.4 |
| అంచనా వేయబడిన సాంద్రత | 11.64 | 1.35 | 2.36 | 14.26 |
| గరిష్ట సాంద్రత మొత్తం | **70.54 {100}** | **29.35 {60}** | **15.16{80}** | **28.66 {80}** |

ఫ్యుజిటివ్ డస్ట్ ను నియంత్రించటానికి పర్యావరణ నియంత్రణ చర్యలు క్రింద ఇవ్వబడ్డాయి:

- డ్రిల్లింగ్ సమయము నందు నీటిని జొప్పించుట ద్వారా , డ్రిల్లింగ్ ద్వారా వచ్చు వాయు కాలుష్యాన్ని నియంత్రించెదరు.
- హాలెజ్ రోడ్లయందు మొబైల్ వాటర్ స్ప్రింక్లర్ మరియు స్ప్రింక్లర్ ద్వారా నీటిని వెదజల్లడం.
- బ్లాస్టింగ్ చేసిన గుట్టల మీద నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని వెదజల్లేదరు.
- గనియు యందు ధూళిని అరికట్టుటకు రోజుకు 60 ఘ.మీ ల నీటిని వినియోగించెదరు

- డ్రిల్లింగ్ రంధ్రాలు మరియు వాటి ఏర్పాట్లు కోసం పదునైన డ్రిల్ల్ బిట్స్ ను ఉపయోగిస్తారు. రంధ్రాలు చార్జింగ్ చేయుటకు గాను చార్జింగ్ మరియు పేలుడు పదార్థములున్ను ఉపయోగించడం.
- అధిక గాలులతో కూడిన కాలాల్లో, రాత్రి సమయాల్లో మరియు ఉష్ణోగ్రత విలోమ కాలాలలో పేలుడును నివారించడం.
- దూరప్రాంత రహదారుల క్రమబద్ధీకరణ మరియు సేవ రహదారుల క్రమబద్ధీకరణ కోసం పోగుగా ఉన్న మట్టిని నిర్మూలించడం.
- అమితంగా సున్నపురాయిని డంపర్లలలో నింపుట మినహాయించడం తద్వారా పడిపోవటాన్ని తగ్గించడం.
- వాహనాలు మరియు యంత్రాలను ఎప్పటికప్పుడు మెయిన్టెనెన్స్ చేసుకొనెదరు , తద్వారా ఉద్గారాలను తగ్గించడం జరుగుతుంది.
- దుమ్ము నియంత్రణ కోసం మొక్కలను పెంచుట. గాలిలో ఉన్న దుమ్ము మొత్తాన్ని అరికట్టడానికి, గనుల లోపల మొక్కలను పెంచడం జరుగుతుంది.
- అన్ని ప్రధాన భారీ గని యంత్ర పరికరాలలో ఆపరేటర్ క్యాబిన్లలలో ఎయిర్ కండిషన్ ను ఉపయోగించుట.

## 4.2 శబ్ద పర్యావరణం

గని లోని యంత్రముల కదలికలు , డ్రిల్లింగ్, బ్లాస్టింగ్, మరియు రవాణా మొదలగు వాటివలన శబ్ద తీవ్రత వెలువడును .మైనింగ్ ప్రక్రియలో వెలువడే శబ్ద తీవ్రత గని చుట్టూ కొంత ప్రాంతం వరకే పరిమితం అగును.

గ్రామాల మీద శబ్దం ప్రభావం తక్కువగా ఉంటుంది. రాంకో 7.5 మీటర్ల అవరోధ పరిధి లో హరితాహారం పెంచుట. అందువల్ల శబ్దం స్థాయిలు గని సమీపంలో ప్రభావం తక్కువగా ఉంటుంది. రాంకో వారు గని లీజు చుట్టూ 7.5 మీ ల వెడల్పు లో హరితవనాన్ని పెంపొందించెదరు . దీని వలన శబ్ద తీవ్రత ప్రభావము చుట్టు ప్రక్కల గ్రామాలపై ఉండదు

**శబ్ద కాలుష్య నియంత్రణ చర్యలు :**

**రాంకో** వారు 13.0 హెక్టార్ల ప్రాంతంలో హరితాహారం అభివృద్ధి చేస్తారు, ఇది గని సరిహద్దులో 7.5 మీటర్ల వెడల్పును కలిగి ఉంటుంది, అందువల్ల శబ్దం స్థాయిలు గని సమీపంలో ప్రభావం తక్కువగా ఉంటుంది. అదనంగా, శబ్దం నియంత్రణ కోసం ఈ క్రింది చర్యలు ప్రతిపాదించారు :

- వాహనాలు, యంత్రాలు మరియు ఇతర సామగ్రుల ను ఎప్పటికప్పుడు మరమ్మత్తు చేసుకోవడం.
- పగటి సమయంలో మాత్రమే పేలుడు పదార్థం పేల్చుట మరియు మేఘావృతమైన రోజులలో నిర్వహించబడదు.
- కార్మికులు అధిక శబ్దానికి గురికాకుండగా పని సమయాన్ని పరిమితి చేయడం.
- యంత్రాలు ఉత్పత్తి చేసే శబ్ద తీవ్రత తగ్గించేందుకు పరికరాలకు సరైన చమురుతో సరాలితం చేసెదరు.
- గని ప్రదేశం వద్ద అధిక శబ్ద ఉత్పత్తి స్థాయి నుండి రక్షించుటకు, రక్షణ పరికరాలు, ఇయర్ ముఫ్స్ మరియు ఇయర్ ప్లగ్స్ లను ఉద్యోగుల కు అందిస్తారు.
- ధ్వని స్థాయిలు తగ్గిచుటకు వాంఛనీయ పేలుడు ఛార్జ్, సరైన డిటోనేటర్లు మరియు రంధ్రాల నుండి బయట పడకుండా నిరోధించడానికి సరైన ఉత్పన్నతను ఉపయోగించడం ద్వారా నియంత్రించబడతాయి.
- మైనింగ్ యంత్రాలు సరైన సకాలంలో నిర్వహణ.
- గని లో తిరిగే టిప్పర్లు గంటకు 25 కి.మీ వేగం కన్నా తక్కువ వేగం తో తిరగడం.

## 4.3 నీటి పర్యావరణం

లీజ్ ప్రాంతం లో ఉన్న నిరంతర ప్రవాహాలు లేవు, లేదా లీజులో ఏ సరస్సులు లేవు. గని ప్రదేశమునందు ఎగువ ప్రాంతం నుండి జనియించు వర్ష ఋతువు ఆధారిత ప్రవాహములు కలవు. వీటిని గని త్రవ్వకాల ప్రదేశం నుండి బయటకు ఉండునట్లుగా త్రవ్వకాలను చేపట్టెదరు. గని త్రవ్వకాల వలన ప్రవాహమునకు ఏ విధమైన ఆటంకం ఉండదు.

వర్షపు ఉపరితల నీటిని గుంటలలో పంపేందుకు అన్ని జాగ్రత్తలను తీసుకుందురు. గార్లాండ్ కాలువలు మరియు చెక్ డ్రమ్స్ లను గుంతల సరిహద్దు చుట్టూ నిర్మించెదరు.

వేసవికాలంలో భూగర్భ జల స్థితి భూస్థాయి క్రింద 50 మీటర్ల లోతులో అనగా 230 మీటర్లు RL గా ఉండినట్లు సమీప గ్రామాల నుండి సమాచారం తీసుకోబడినది మరియు రుతుపవనాలు సమయంలో 45 మీటర్లు అనగా 221 మీటర్లు RL గా ఉండును.

ఈ మైనింగ్ ప్రక్రియ మొత్తం 242 మీటర్లు RL అంతిమ లోతును చేరును, ఇది ఆ ప్రాంతంలో నీటి స్థితి పైన ఉంది. అందువల్ల లీజు ప్రాంతం మరియు దాని చుట్టుప్రక్కల భూగర్భజలంపై ఎలాంటి ప్రభావం ఉండదు.

గని కార్యకలాపాల కోసం రోజుకు మొత్తం 90 ఘనపు మీటర్ల నీరు అవసరమగును, ఈ అవసరాన్ని మొదట్లో భూగర్భం నుండి సేకరిస్తారు ఈ నీటిని గృహసంబంధిత, ధూళి అణచివేత మరియు హరితాహారం పెంపుదలకు ఉపయోగించబడుతుంది.

గని నుండి ఎటువంటి వ్యర్థపు నీరు ఉత్పత్తి కాదు. వ్యర్థ జలం ఉత్పత్తి గృహసంబంధ వినియోగం నుండి మాత్రమే విడుదల అవుతుంది. రోజుకు 4.0 ఘణపు వ్యర్థపు నీటిని సెప్టిక్ ట్యాంక్ యందు శుద్ధి పరచి సోక్ పిట్ లోనికి పంపించెదరు.

రాంకో వారు వర్షపు నీటి పారుదలను గని ప్రాంతంలో గట్టులు కట్టి సేకరించెదరు. ఈ నీటిని గని గుంటలలోకి పంపి దీనిని తిరిగి అవసరమైనప్పుడు వినియోగించెదరు.
మైనింగ్ చివరి దశ లో 143.05 హెక్టర్ ల గని స్థలమును నీటి రిజర్వాయర్ గా మార్చెదరు.

## 4.4 భూ పర్యావరణం

గని నుండి ఎటువంటి పేరుకుపోయిన వ్యర్థాలు ఉత్పత్తి కావు. గని కాలము నందు 62,850 క్యూబిక్ మీటర్ల ఉపరితల మట్టిని ఉత్పత్తి చేయవచ్చని అంచనా వేయబయినది. ఉత్పత్తి అయిన మట్టిని గని సరిహద్దు లో హరితాహారం పెంచుటకు ఉపయోగిస్తారు. మొత్తం 255.0 హెక్టార్ల భూమిలో, 143.05 హెక్టార్ల భూమిని సున్నపురాయి ఉత్పత్తి కోసం వినియోగించెదరు. గని చుట్టు 13.0 హెక్టార్లలో 7.5 మీటర్ల వెడల్పుతో హరితాహారం అభివృద్ధి చేయబడుతుంది మరియు మౌళిక సదుపాయాల నిర్మాణము కోసం 6.239 హెక్టార్లు లలో మరియు రహదారి నిర్మాణం కోసం 0.361 హెక్టార్ల భూమి వినియోగిస్తారు. గని త్రవ్విన భాగము నీటి రిజర్వాయర్గా మార్చబడుతుంది.

## 4.5 గ్రౌండ్ వైబ్రేషన్స్ - నివారణ చర్యలు:

పేలుడు సమయంలో, గని లో కొంతమేరకు ధూళి కణములు ఎగిసి పడును. భారత గనుల భద్రతా సంస్థ (DGMS) ద్వారా నిర్దేశించబడిన అన్ని జాగ్రత్తలు బ్లాస్టింగ్ సమయంలో అనుసరించబడతాయి. పేలుడు కార్యకలాపాల సమయంలో పూర్తిగా మైనింగ్ ప్రాంతాన్ని ఖాళీ చేయటానికి జాగ్రత్త తీసుకోబడుతుంది. అన్ని వ్యక్తిగత భద్రత మరియు ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనెదరు. పేలుడు కార్యకలాపాలను నిర్వహిస్తున్నప్పుడు క్రింది భద్రత చర్యలు తీసుకోబడతాయి.

- బ్లాస్టింగ్ సమయంలో గుర్తు కోసం ధ్వని హెచ్చరిక అనగా సైరెన్ మ్రోగించెదరు.
- బ్లాస్టింగ్ ముందు మరియు బ్లాస్టింగ్ తరువాత, ఎరుపు మరియు ఆకుపచ్చ జెండాలు దృశ్య సంకేతాలుగా ప్రదర్శించబడతాయి.

➢ పేలుడు సమయం సూచించే హెచ్చరిక నోటీసు బోర్డులను మరియు ప్రవేశం నిషిద్ధం (NOT TO TRESSPASS) ప్రముఖంగా ప్రదర్శించబడుతుంది.

## 4.6 హరితాహారం అభివృద్ధి

మొత్తం గని నిర్వహణ పూర్తి అయ్యేసరికి 13.0 హెక్టార్ల స్థలం లో హరితహారం అభివృద్ధి చేయును. ఈ ప్రణాళిక కాలంలో ప్రతిపాదించిన ప్రాంతం) 2.0 హెక్టార్ల లలో 3000 మొక్కలను నాట్టుట. హరితాహారం 7.5 హెక్టార్లు మీటర్ల వెడల్పుతో గని సరిహద్దులో పెంచుతారు.

## 4.7 సామాజిక ఆర్ధిక పర్యావరణము :

గని ప్రాంతం యొక్క ప్రదేశం మొత్తం భూమి 255.0 హెక్టార్లు, ఇందులో 238.19 హెక్టార్లు పట్టా భూమి మరియు 16.81 హెక్టార్లు ప్రభుత్వ భూమి.
నివాస స్థలంపై కొన్ని నిర్మాణాలు మరియు ప్రజా భవనాలతో పాటు నివాసం అభివృద్ధి చెందింది. నిబంధనల ప్రకారం తగినంత సురక్షిత మండలం అందించబడింది. ప్రస్తుతం గనుల కార్యకలాపాలు ఏ గ్రామాలను ప్రభావితం చేయవు / పునరావాసం అవసరం లేదు. సెం. ప్రతికూల ప్రభావం ఊహించబడింది. అందుచే పునరావాసం లేదు.
గని తవ్వకాలకు మొదలు పెట్టే వరకు వ్యవసాయ కార్యక్రమాలను చేపట్టడానికి మునుపటి భూమి యజమానులను రాంకో సిమెంట్స్ అనుమతించింది

సమీపం లో బిలం గుహలు కలవు. వాటిపై ప్రభావం లేకుండగా చర్యలు చేపట్టెదరు. భూమి యజమానులతో పరస్పర ఒప్పందం ఆధారంగా మిగిలిన భూమిని పొందెదరు.

## 5.0 పర్యావరణ పర్యవేక్షణ కార్యక్రమం

**రాంకో** వారు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (CPCB), రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు, పర్యావరణ, కేంద్ర పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ (MoEFCC), (IBM) మరియు గనుల భద్రత డైరెక్టరేట్ జనరల్ (DGMS) యొక్క మార్గదర్శకాల ప్రకారం పర్యావరణ పర్యవేక్షణ కార్యక్రమం చేపట్టెదరు.

## 6.0 పర్యావరణ నిర్వహణ పథకము అమలపరుచుట కోసం బడ్జెట్

రాంకో మొత్తం రూ. 11.0 లక్షలు పర్యావరణ పర్యవేక్షణ కార్యక్రమం కోసం మరియు సంవత్సరానికి 18.0 లక్షలు పునరావృత వ్యయం కోసం ఖర్చు చేయుదురు.

## 7.0 ప్రాజెక్ట్ వల్ల లాభాలు:

## 7.1 ఉపాధి కల్గించుట

మొత్తం 0.60 మిలియన్ టన్నుల సున్నపురాయిని ఉత్పత్తి చేయటానికి 12 మంది వ్యక్తులకు ఉపాధి లభిస్తుంది.

కాంట్రాక్టు ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు, సర్వీసు సదుపాయాల రూపంలో పరోక్షంగా 100 మందికి ఉపాధి లభిస్తుంది. ఇది ఆర్థిక స్థితిని పెంచుతుంది.

ఉద్యోగాలే కాక, రాంకో వారు వైద్య మరియు విద్యా సౌకర్యాలు కల్పించెదరు ఇవి స్థానిక ప్రజలు కూడా వినియోగించుకోవచ్చు. కంపెనీ సిబ్బంది మరియు స్థానిక ప్రజల కోసం తగిన సౌకర్యాలు ఏర్పరచబడతాయి.

## 7.2 సామాజిక సంక్షేమ చర్యలు

### ఏకీకృతమైన పర్యావరణ బాధ్యత (CER)

ప్రతిపాదిత ప్రాజెక్టు మొత్తం ఖర్చు రూ. 6.73 కోట్లు అగును. రాంకో వారు (MoEFCC), కార్యాలయం 01.05.2018 తేదీన విడుదల చేసిన మెమోరాండం # F.No. 22-65 / 2017-IA.III ఆధారంగా రూ. 13.50 లక్షలు ఏకీకృతమైన పర్యావరణ బాధ్యత (సిఇఆర్) కోసం కేటాయించినారు. CER కి సంబంధించిన బడ్జెట్ను ప్రతిపాదించిన కార్యకలాపాలతో పాటు క్రింద ఇవ్వబడింది.

**CER బడ్జెట్**

| క్ర. సంఖ్య | వివరణ | రూ. లక్షలు (3 సంవత్సరాలు వరకు) |
|---|---|---|
| 1 | స్వచ్ఛ్ భారత్ | 2.0 |
| 2 | విద్య మరియు క్రీడలు | 1.0 |
| 3 | మహిళా సంక్షేమం | 1.5 |
| 4 | రహదారులు మరియు ఇతర మౌలిక సదుపాయాలు | 2.5 |
| 5 | త్రాగు నీరు | 1.0 |
| 6 | నైపుణ్యం అభివృద్ధి | 2.0 |
| 7 | ఆరోగ్య సంరక్షణ | 2.0 |
| 8 | పశు వైద్యము | 1.0 |
| 9 | ఇతరములు | 0.5 |
| | **మొత్తము** | **13.50** |

CER లో భాగముగా కర్మాగార తరపున సుమారు రూ. 15 .75 కోట్లు పైన ఉదహరించిన కార్యక్రమాలకు వెచ్చించేదరు

**ముగింపు** :

రాంకో వారు పర్యావరణ నిర్వహణ పథకాన్ని అమలు చేస్తూ మరియు పరిసరాలపై అనుకూల ప్రభావాన్ని కలిగి ఉండటానికి వివిధ సామాజిక ఆర్థిక అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టెదరు.